RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 119 పేజీలు: 08 సోమవారం13అక్టోబర్ 2025






## కాంగ్రెస్ పాలనలో అన్నీ బంద్

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నీ ఎగవేతలు, పథకాలు బంద్ నడుస్తున్నదని, ప్రజలంతా మళ్లీ కేసీఆర్ కావాలి.. రావాలి అని కోరుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్నదని, ప్రభుత్వ దవాఖానలు అధ్వానంగా తయారైనట్లు చెప్పారు.

## ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్



ప్రజా గొంతుక డెస్క్ నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు చెప్పారు.


## ఆర్‌ఎస్‌ఎస్ యూనిఫామ్‌లో బండి సంజయ్

ప్రజా గొంతుక డెస్క్ ఆర్‌ఎస్‌ఎస్ యూనిఫామ్ లో ఆయన లుక్ అదిరింది. రాష్ట్రీయ స్వయం సేవక్ గా కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఆర్‌ఎస్‌ఎస్ కవాతులో పాల్గొన్నారు. రాంనగర్ నుండి శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ గ్రౌండ్ వరకు రూట్ మార్చ్ సాగింది.



## నేడే ఉప ఎన్నికకు నోటిఫికేషన్

- షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాట్లు
- 22న నామినేషన్ల పరిశీలన, 24న ఉప సంహారణ
- వచ్చే నెల 11న పోలింగ్, 14న కౌంటింగ్
- 21వరకు నామినేషన్ల స్వీకరణ



## ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ గేమ్ ఛేంజర్‌గా ఆయిల్ పామ్ సాగవుతోంది. మన దేశానికి వంట నూనెలు దిగుమతి చేసుకోకుండా ఆయిల్ పామ్ సాగుతో స్వయం సమృద్ధి సాధించవచ్చు. ప్రతి ఏడాది లక్ష కోట్ల రూపాయల విలువ గల పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి టార్గెట్‌గా పెట్టుకున్నాం.' అని మంత్రి తుమ్మల మాట్లాడారు.ఆయిల్‌పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న 13 కంపెనీల ప్రతినిధులతో ఇటీవలే మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. వచ్చే మూడు సంవత్సరాలలో మరో 7.28 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.72 లక్షల ఎకరాల్లో 73,696 మంది రైతులు ఆయిల్ పామ్ సాగుచేస్తున్నారని తెలిపారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం13అక్టోబర్ 2025

# వేలాది లారీలు రోడ్డు మీద వెళ్తుంటే సామాన్య ప్రజలకు దారేది



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఇసుక లారీల వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని స్థానిక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, వెంకటాపురం,వాజేడు, దుమ్ముగూడెం,మండలాల్లో రోజు వేలాదిగా ఇసుక లారీలు తిరగటం వల్ల అసలు రోడ్లే లేకుండా పోయాయని.. ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే కనీస పట్టించుకునే స్థితిలో లేని ఎమ్మెల్యే మనకు ఉన్నాడని.తక్షణ ఇసుక లారీలు నిలిపివేసి రోడ్లు బాగు చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టకపోతే ప్రజా పోరాటం తప్పదని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు.స్థానికంగా ఐఏఎస్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ ఇసుక లారీల వ్యవహారంపై నోరు మెదపకపోవడం విచిత్రంగా ఉందని. కనీసం గర్భిణీలు బాలింతలు అత్యవసరమైనటువంటి పేషెంట్లు భద్రాచలం ఆస్పత్రికి వద్దామంటే కూడా దారి లేకుండా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని భయంగా ఉన్నారని అన్నారు



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన వస్కుల శంకర్

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మడికొండ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీ కె.ఆర్. నాగరాజు సార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో వ్యాధి నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాంబవ సంఘం నాయకులు నమిండ్ల ప్రభాకర్, పుల్ల వంశీ, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను సమగ్రంగా అమలు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది.భారతదేశ వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాలు పాఠాన్ని బోధించడానికి ఖమ్మం జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.రైతుల ఆత్మహత్యలు ఆగాలంటే జన్యు శాస్త్రవేత్త హరిత విప్లవ పితామహుడు భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగంపై పరిశోధనలు చేసి తయారుచేసిన విధానాలను అమలు చేయాలని బ్రిటిష్ వలస పాలనలో వ్యవసాయ రంగం అభివృద్ధి కుంటిపడిన నేపథ్యంలో హరిత విప్లవానికి బీజం వేసి ప్రజల్ని ఆహార సంక్షోభం నుంచి బయటపడవేసిన మానవతావాది ప్రజల ఆకలి తీర్చడమే కాదు పౌష్టికాహారం అందించాలని, భారతదేశంలో ప్రజలు 70% వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నప్పుడు భారతదేశం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడాన్ని స్వామినాథన్ తీవ్రంగా విమర్శించారు. రైతు ఆత్మహత్యలు ఆగాలంటే స్వామినాథన్ సూచించిన ఐదు సూత్రాలను అమలు చేయాలని వాటిలో కనీస మద్దతు ధర సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 50% ఎక్కువ..




# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 12:మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన హుస్సేన్ కు, గౌరవ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైనా 51000 వేల రూపాయల చెక్కును అందిస్తున్న తాజా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుద్దటి నరేందర్, మాజీ ఉప సర్పంచ్ బిక్షపతి రావు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ నర్సింగ్ రావు, బిఆర్ఎస్ నాయకులు పాపయ్య చారీ, సలీమ్, అబ్బాస్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడు పార కోటయ్య కు ఘన నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, పారకోటయ్య (85) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి ఒక కుమారుడు కుమార్తె కలరు. కుమారుడు పారా వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీలోనే మండల నాయకుడిగా కొనసాగుతున్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కోటయ్య పార్థిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతదేహంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. పార్టీ ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ స్థాపించిన నాటినుండి పార్టీలో కొనసాగుతూ, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీలోనే కొనసాగారని అలాంటి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ జిల్లా నాయకులు మైనేని రవికుమార్, సాదినేని హనుమంతరావు భాగం రమేష్, మన్నేపల్లి రత్నకుమారి, మండల ఉపాధ్యక్షుడు మరీదు బరకయ్య, తూము పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ అద్వర్యంలో బియ్యం పంపిణీ



చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఐదు క్వింటాళ్ల బియ్యం 20 మందికి ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున శివాజీ యూత్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ కార్యక్రమం శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు ఊడుగు వెంకటేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి ఆనమోని గోవిందరాజు ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పాల్గొని ఈ యొక్క చౌటుప్పల్ పట్టణంలో 45 సంవత్సరాల నుంచి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ శివాజీ యూత్ ప్రజల ఆదరాభి ప్రశంసలు పొందుతూ ఈ యొక్క కార్యక్రమంలో శివాజీ సభ్యులు మాజీ గ్రంథాలయం చైర్మన్ ఊడుగు మల్లేశం గౌడ్ న్యాయవాదులు తాడురి పరమేశ్,జక్కర్తి శేఖర్ మరియు రాజాపేట అశోక్,అమృతం వెంకటేశం కాసుల వెంకటేశం,అచ్చిని గణేశ్,పోలోజు భాస్కరాచారి , బొడ్డు రాజిరెడ్డి బత్తుల సారధి మరియు నిరుపేదలు పాల్గొని శివాజీ సభ్యుల చేతుల మీదుగా బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఘనంగా జర్నలిస్టు శ్యామ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి ప్రజా దర్బార్ మధిర నియోజకవర్గం స్టాఫ్ రిపోర్టర్ కటికల శ్యామ్ జన్మదిన వేడుకలు ఆదివారం మక్కెన ప్రింటింగ్ ప్రెస్ వద్ద మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల కేకును శ్యామ్ చేతులమీదుగా కట్ చేశారు. అనంతరం ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, సాధు విజయ్, మిరియాల శ్రీనివాసరావు అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు తదితరులు శ్యామ్ కి శాలువా కప్పి కేకు తినిపించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్యామ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేములకొండ రాము, దూబాసి రాజేష్ పసుపులేటి శ్రీనివాసరావు గణేష్ వేముల నవీన్, కోట వెంకట్, కోన నరసింహారావు కందుకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళదాం

## ఓట్ చోరిపై ప్రజల వద్దకు వెళ్లి సంతకాలు చేపడదాం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా డివిజన్ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో మాట్లాడుతూ ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు కేంద్ర ఎన్నికల సంఘం, మోదీ- బీజేపీ ప్రభుత్వ చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. ఓట్ల చోరీ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలి,ఓట్ చోర్ గద్దె చోడ్ ఉద్యమ పిలుపుల భాగంగా ఏఐసీసీ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి డివిజన్ లో వంద సంతకాలకు పైగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలి అని అన్నారు. ప్రజాప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రజలకు వివరంగా చెప్పాలి అన్నారు.ఈ సమావేశంలో డివిజన్ కమిటీ అధ్యక్షులు బాణావత్ వెంకటరమణ నాయక్ తలుపుల వెంకటేశ్వర్లు షేక్ జహంగీర్ బోల్లెద్దు రాజేంద్ర, మాగం ప్రసాద్ షేక్ రబ్బాని కోట నాగరాజు బండారి నరసింహారావు నాగబోయిన రామారావు దోర్నాల నాగ మురళి దోర్నాల సునీల్ సువర్ణ కంటి రామకృష్ణ గద్దల విజయ్, షేక్ బాజీ మైలవరపు చక్రి మోదుగు బాబు మొదలగువారు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడిన వ్యక్తి.



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర రైల్వే స్టేషన్ సమీపంలో పెనుగోలను గ్రామం గంపలగూడెం మండలం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సంగెపు సుధాకర్ 48 తండ్రి పెద్ద ఏసు అనే వ్యక్తి సుమారు రాత్రి 11.30 నిమిషాలకు ట్రైన్ నెంబర్ 12862 మహబూబ్ నగర్ నుండి విశాఖపట్నం వెళ్లే రైలు నుండి జారిపడి తీవ్ర గాయాలతో పట్టాల మధ్యలో ఉండగా సమాచారం అందుకున్న మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తదనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.







# విద్యార్థి దశజ్ఞాపకాలు మరపురానివి

అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క.. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక రెడ్డి గార్డెన్లో ఘనంగా 1989 ప్రభుత్వం డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క.. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యత కూడుకున్నదని ఆనాటి జ్ఞాపకాలను ప్రతి ఒక్కరు నేడు నెమర వేసుకుంటూ ఆ తీపి జ్ఞాపకాలను చేసుకుంటూ జీవిత ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఉంటారని ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పేర్కొన్నారు. మధిరలో రెడ్డి గార్డెన్లో జరుగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1989 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమయానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమైనదని అది ఎప్పటికీ మర్చిపోలేని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మరియు 1989 ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మధుర నగర్ పోలియో సెంటర్‌ను పరిశీలించిన సిహెచ్ఓ రాము

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-వినాయక నగర్ సిహెచ్ఓ రాము శనివారం మధుర నగర్ పోలియో సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలియో టీకా కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న విధానాన్ని ఆయన సమీక్షించారు. టీకా సదుపాయాల నిర్వహణ, హాజరు రిజిస్టర్‌లు, టీకా బృందాల పనితీరును ఆయన పరిశీలించారు.అధికారులు ప్రజల్లో పోలియో టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వి.మంగ, ఆశా వర్కర్లు సరిత, ఝాన్సీ, స్వరూప, జ్యోతి, యాకలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పూల వ్యాపారి కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మానవత్వం చాటుకున్న ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు ఖమ్మం నగరంలో స్థానిక జడ్పీ సెంటర్ అంబెడ్కర్ విగ్రహం ఎదుట పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ముస్లిం షేక్. ఖాదర్ తన కూతురు సబీయా బేగం వివాహానికి రూ.25000/-ల ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్.మోయిన్,షేక్.ఖాజా మాట్లాడుతూ.ఖమ్మం నగర పరిధిలో సుమారు మూడు వందల పైబడి వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల పూలు, పూల దండలు, పూల బోకేలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిని ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు.పూల వ్యాపారుల కుటుంబాల్లో జరిగే శుభ కార్యాలకు ఈవిధంగా ఆర్థిక సహాయం అందించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు గౌరవ సలహాదారులు షేక్.మైముద్,కార్యదర్శి ఆర్ పీటర్, కోశాధికారి శాబాస్ అహ్మద్, కన్వీనర్ షేక్. ముజాయిద్దిన్,కార్యవర్గ సభ్యులు షేక్ నాగుల్ మీరా,వై వినోద్, డి.శేఖర్,షేక్.ఈసూబ్,కృష్ణ వేణి,లాల్ బీ, జానిబీ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజం కోసం అందరం కృషి చేద్దాం వినాయక నగర్ యుపిహెచ్సి డా.సుష్మ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని వినాయక నగర్ యుపిహెచ్సి డా.సుష్మ అన్నారు. ఆదివారం వినాయక నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆమె ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక నగర్ యుపిహెచ్సి డా.సుష్మ మాట్లాడుతూ ఆయ, పోలియో వ్యాధి చిన్నారుల్లో శాశ్వత అంగవైకల్యాలకు దారితీసే ప్రమాదకర వ్యాధి అని గుర్తుచేశారు. ప్రభుత్వం పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఏడాది రెండు విడతలుగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆమె తెలిపారు. ఐదేళ్లలోపు ప్రతి శిశువుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని డా.సుష్మ హితవు పలికారు. “ఆదివారం చుక్కలు వేయించని పిల్లలకు సోమ, మంగళ, బుధవారాల్లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు. ప్రతి తల్లి తండ్రి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పిల్లల భవిష్యత్తును కాపాడాలని మనవి చేస్తున్నాను,”అని ఆమె పేర్కొన్నారు.ఆనంతరం సి.హెచ్.ఓ రాము వినాయక నగర్ యుపిహెచ్సి పరిధిలోని పలు సబ్ సెంటర్లను స్వయంగా సందర్శించారు. అక్కడి వైద్య సిబ్బంది హాజరు, సౌకర్యాల స్థితిగతులు, ఔషధాల లభ్యత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యత గురించి సమీక్షించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా, “ఉద్యోగులు సమయపాలన పాటించకపోతే లేదా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవు,” అని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యత కాబట్టి, అందరూ సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు.“పోలియో రహిత భారత నిర్మాణం మనందరి లక్ష్యం కావాలి. పిల్లల ఆరోగ్యం కాపాడడంలో ఒక్క చుక్క ఎంతో కీలకం. మనం కృషి చేస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం సాకారం అవుతుంది,” అని ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్సి డా.మాధురి, సి.హెచ్.ఓ రాము, పీహెచ్ఎన్ జానకమ్మ , సూపర్వైజర్ కేజియా,ఏఎన్ఎం వి.మంగ,ఆశా వర్కర్లు సరిత,ఝాన్సీ, స్వరూప,జ్యోతి,యాకలక్ష్మి,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మరమ్మత్తులు వెంటనే చెయ్యాలి



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్........ ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరా మండలం తాటిపూడి సోమవరం వైరా పట్టణంలో ఆర్ అండ్ బి రోడ్లు వర్షాలకు గుంటలుపడి శిథిలావస్థకు చేరుకున్నాయని కనుక ఆర్ %డ% బి అధికారులు తక్షణమే మరమ్మతులు చేసి ప్రయాణానికి అనుకూలంగా సౌకర్యంగాంతంగా చర్యల చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కమిటీ కార్యదర్శికె అర్జున్ రావు మండల కార్యదర్శి ఎలదండి బాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో బోనకల్లు మధిర వెళ్లే రహదారులు వర్షాలకు పెద్దపెద్ద గోతులుగా ఏర్పడి పగలు రాత్రి వేళల్లో ప్రయాణాలు చేసే బాటసారులకు ప్రమాదాలు జరిగే మృత్యువాతపడే అవకాశాలు ఉన్నాయని తక్షణమే ఆ రోడ్లను మరమ్మతుల చేసి ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. సూర్యాపేట దేవరపల్లి హైవే రోడ్డు సోమవారం సర్వీస్ రోడ్డు వద్ద కూడా రోడ్డు గుంటల పడి స్పీడ్ బ్రేకర్ల వలన ప్రమాదాలు జరుగుతున్నాయని లారీలు బస్సులు కంటైనర్లు నిత్యం రాకపోకలు సాగుతున్నాయని రాత్రి వేళలో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా తాటిపూడి గ్రామం వద్ద కిలోమీటర్ వరకు రోడ్డు పూర్తిగా ధనసమైందని నెల క్రితం బైకు ప్రమాదం జరిగి ఒక యువకుడు చనిపోయినాడు అని వారు తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లోని రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామానికి చెందిన పన్నాల కృష్ణారెడ్డి కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులకు సన్మానం





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరా పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులను ఆదివారం ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.గత కొన్ని సంవత్సరాలుగా వైరా పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన కృష్ణమూర్తి ఏఎస్ఐగా పదోన్నతి పొంది మహబూబాబాద్ వెళ్తున్నారు అదేవిధంగా వైరా పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహించి అందరి మనల్ని పొందిన మాతంగి విజయ్ బదిలీపై తల్లాడ వెళ్తుండగా వీరిద్దరికీ పోలీస్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# యన్.యమ్.డీ.సి ప్లాంట్ పునరుద్ధరణకు కృషి చేస్తా.పొంగులేటి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు తన వంతు కృషి చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు హామీ ఇచ్చారు.ఆదివారం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాలె జానకి రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందచేశారు.పాల్వంచ పట్టణంలోని యన్.యమ్.డీ.సి ప్లాంట్ 450 ఎకరాల గల ప్లాంటా?యిలాపడడం వల్ల ఉపాధి కోల్పోతున్నామని,గతంలో ఉన్న ప్లాంట్ ను అభివృద్ధి చేసి పునరుద్దరించాలని కోరారు.దీనికి స్పందించిన మంత్రి వచ్చే నెలలో సీ. యం. డీ తో మాట్లాడి ప్లాంట్ అభివృద్ధికి కృషి చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు.ముందుగా మంత్రికి బొకే ఇచ్చి కార్యక్రమంలో కాంగ్రెస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ పార్టీ నాయకులు బాణోత్ బాలు నాయక్,యర్రంశెట్టి ముత్తయ్య,బాణోత్ రాము నాయక్, సక్రు నాయక్,రవి నాయక్ లు పాల్గొన్నారు .



# నిరంతరం గ్రామ సేవలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కడెం గారి ఆంజనేయులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 12: మెదక్ జిల్లా. శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామంలో ఊట్ల వాడకట్టుకు ఉన్న బోర్ బావిలో కందేగారి ఆంజనేయులు సొంత నిధుల నుండి బోరు మోటర్ మరియు కేబుల్ వైర్ స్టార్టర్ సర్వీస్ వైరు తెప్పించి దించడం జరిగింది. గ్రామం గురించి అహర్నిశలు పనిచేసే కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మన గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండడం మన అదృష్టంగా భావిస్తున్న గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యములో పాల్గొన్న నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 12: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు దావూద్, చిన్న కుమారుడు మధుమలి కూతురు,కొడుకు నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూలమామిడి నవీన్ గుప్తా ఆజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎన్జి యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


సోమవారం13అక్టోబర్ 2025

# అపరసంజీవనీ 108 అంబులెన్స్ సేవలు.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:12 రాత్రి సమయంలో మనకు ఏదైనా అనుకోని ఆపద ఎదురై ఆసుపత్రికి వెళ్ళాలంటే ఎలాంటి సౌకర్యం ఉండదు. అలాంటి పరిస్థితుల్లో మన ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంటుంది. కానీ మనం ఇంట్లో నే ఉండి కేవలం 108 అనే నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేస్తే ఉచితంగా 108 అంబులెన్స్ మన దగ్గరకు వచ్చి అంబులెన్స్ లోకి తీసుకుని వైద్య సదుపాయాలు కల్పించుకుంటూ దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళడం జరుగుతుంది. బాదితులు ఫోన్ చేసినప్పుడు హైదరాబాద్ లోని కాల్ సెంటర్ వారికి వెళుతుంది . వాళ్ళు బాదితుని జిపిఎస్ లొకేషన్ ప్రకారం వారి దగ్గర లోని అంబులెన్స్ వారికి సమాచారం ఇవ్వడం జరుగుతుంది. వెంటనే బాదితుని దగ్గర లోని అంబులెన్స్ వారు సంఘటన దగ్గరకు రావడం జరుగుతుంది.ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరిగినా లేదా ఎవరికి ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడిన మొట్టమొదటగా మనకు గుర్తుకు వచ్చే నెంబర్ 108. మనం కేవలం 108 నెంబర్ ఫోన్ చేస్తే చాలు వెంటనే అంబులెన్స్ సంఘటన స్థలానికి వచ్చేసి ఇబ్బంది ఉన్న వారిని అంబులెన్స్ లోనికి తీసుకుని వెంటనే ప్రథమ చికిత్స చేస్తూ దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళడం జరుగుతుంది. 108.అంబులెన్స్ సేవలు 2006 సంవత్సరం లో సత్యం కంప్యూటర్స్ అదినేత రామలింగరాజు ప్రారంబించడం జరిగింది. ఈ సేవలు ప్రారంబించిన అనతికాలంలోనే అత్యంత ప్రాచుర్యం పొందడంతో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 108 అంబులెన్స్ సేవలను గుర్తించి ప్రభుత్వ పరిదిలోకి తీసుకోవాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వ ప్రైవేటు పార్ట్ నర్ షిప్ (పి పి పి) అనే పద్దతి ని అమలు చేయడం జరిగింది. ఆ రకంగా 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వం ప్రోత్సహించింది.2009 సంవత్సరం లో సత్యం కంప్యూటర్ సంస్థ దగ్గర నుండి ప్రభుత్వం జీవీకే అనే కంపెనీ వారికి ఎం ఓ యు (మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్) పద్దతిలో 108 అంబులెన్స్ సేవల నిర్వహణ భాద్యతలు ఇవ్వడం జరిగింది. 2009 నుంచి 2014 వరకు జీవీకే యాజమాన్యం ఎలాంటి ఇబ్బందులు లేకుండా 108 సేవలను నిర్వహించారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జీవీకే యాజమాన్యం వారే సేవలను నిర్వహించారు. తర్వాత 2023 సంవత్సరం లో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఉండాలనే ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ లు అత్యాదునిక టెక్నాలజీ తో మరియు అత్యాదునిక పరికరాలు ఏర్పాటు చేయడం. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నటువంటి టెక్నాలజీ కి అనుగుణంగా జిపిఎస్ లోకేషన్ ట్రాకింగ్ సిస్టం , అడ్వాన్స్ టెక్నాలజీ తో ఏం డి టి డివైసెస్, మరియు 108 అంబులెన్స్ లో పేషంట్ ట్రీట్మెంట్ కొరకు అడ్వాన్స్ మానిటర్, యాక్షన్ ఆపరేటర్ , ఏఈడి, మరియు అన్ని రకాల అత్యవసర మందులు అందుబాటులో ఉంచడం జరిగింది. దాదాపుగా ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండడం వలన సంఘటన స్థలానికి అతి తక్కువ సమయంలోనే చేరుకుని వీలైనంత తొందరగా బాదితులకు సేవలు అందించడం జరుగుతుంది. 108 అంబులెన్స్ లో అత్యవసర సేవలలో శిక్షణ పొందిన అత్యవసర మెడికల్ టెక్నిషియన్ మరియు పైలట్ (డ్రైవర్) ఉంటారు. వీరు అత్యవసర పరిస్థితి గురించి సమాచారం అందుకున్న వెంటనే బాదితులకు ఫోన్ చేస్తూ బాదితులకు ఫోన్ లోనే భరోసా ఇస్తూ వారి జిపిఎస్ లోకేషన్ ప్రకారం వారి వద్దకు చేరుకోవడం జరుగుతుంది. భాదితులను అంబులెన్స్ లోకి తీసుకున్న వెంటనే వారికి కావలసిన అత్యవసర చికిత్స చేస్తూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళడం జరుగుతుంది. రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు ఈ 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయి. గర్భిణీ స్త్రీలకు అత్యవసర సమయంలో ఈ అంబులెన్స్ లో సుఖ ప్రసవం కూడా చేయడం జరుగుతుంది.ప్రస్తుతం నల్గొండ జిల్లా లో దాదాపుగా మండలానికి ఒక అంబులెన్స్ చొప్పున 28 అంబులెన్స్ లు నిత్యం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించడం జరుగుతుంది. దాదాపుగా రోజుకు 5 చొప్పున అంటే ప్రతి రోజు 140 మందికి సేవలను అందించడం జరుగుతుంది. అంటే నెలకు దాదాపుగా 4000 నుండి 5000.మంది వరకు సేవలను అందించడం జరుగుతుంది...ఇంతటి ప్రజాధరణ పొందిన ఈ 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తూ ఇలాగే ఎప్పటికీ పేద ప్రజలకు సేవలు అందించాలని ఆశిద్దాం..నల్గొండ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్.షేక్. సలీం,నల్గొండ జిల్లా 108 డివిజన్ అధికారి.వై. మధు.







## బాదితులకు 108 మెరుగైన సేవలు.

ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీంనల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:12 108 అంబులెన్స్ లు క్షేత్రస్థాయిలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహంతో , సంస్థ వారి సహకారంతో కొత్త టెక్నాలజీ సదుపాయాల వలన బాదితులకు దగ్గర సకాలంలో చేరుకోవడం మరియు వారికి మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుంది. పరిస్థితులకు అనుగుణంగా మా సిబ్బంది కి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వారికి ప్రత్యేక శిక్షణ లు ఇవ్వడం జరుగుతుంది. ఆపదలో ఉన్న ప్రతి ఒకరు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోగలరు.





## సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్ విజయవంతం!

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 12 /కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్లో నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ విజయవంతమైంది. ఈ క్యాంపులో మొత్తం 143 మంది రోగులకు వివిధ విభాగాల్లో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. అగ్రశ్రేణి వైద్యులు సేవలుహైదరాబాద్లోని నిఖిల్ హాస్పిటల్ నుండి కార్డియాలజీ, న్యూరాలజీ నిపుణులు మరియు డెక్కన్ హాస్పిటల్ నుండి యూరాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, నెఫ్రాలజీ నిపుణులైన వైద్యులు ఈ క్యాంపులో పాల్గొని సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.విభాగాల వారీగా వివరాలుఈ క్యాంపులో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా రోగుల సంఖ్య విభాగం రోగుల సంఖ్య కార్డియాలజీ 51 , న్యూరాలజీ 48, గ్యాస్ట్రోఎంట్రాలజీ23,యూరాలజీ17,2%ఆ% ఎకో17,నెఫ్రాలజీ04, మొత్తం 143 చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాలు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్కుమార్ సూచనల మేరకు ఈ హెల్త్ క్యాంప్ను ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అనస్థీషియాలజిస్ట్ డా. కాళేశ్వర రావు, హెల్త్ ఆఫీసర్ డా. లలిత, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొని క్యాంపు విజయవంతానికి కృషి చేశారు.

## జగిత్యాల జిల్లాలో అంబేద్కర్ స్మరణ నల్ల శ్యామ్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నకుమల్ల నర్సయ్య ఎస్ ఏ తెలంగాణ ఎస్ సి ఎస్ టి ఉపాధ్యాయ సంఘము జగిత్యాల జిల్లా అధ్యక్షులు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్పూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు బానిసలుగా మిగిలిపోయేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి నర్సయ్య మాట్లాడుతూ అంబేద్కర్ గారిని నిత్యం హృదయంలో తలచుకుంటు ఆయన విగ్రహం వద్ద చేరి స్మరిస్తే జన్మకు సాధికారత పొందతం అని అభిప్రాయపడ్డారు. మహనీయుని జయంతి, వర్ధంతి రోజుల్లోనే కాకుండా ప్రతి ఆదివారం పూల మాలతో నివాళ్లు అర్పించి వారి సేవలను గుర్తు చేసుకోవడం గొప్ప విషయమన్నారు. ఈనాడు భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం ఉందంటే జ్ఞానాశీలి రాజ్యాంగం రచన బాధ్యతలు తన భుజ స్కంధాల పై మోయడం ద్వారానే సాధ్యమైందన్నారు. కేవలం అంబేద్కర్ ఎస్ సి ఎస్ టి లకు రిజర్వేషన్స్ కల్పించారాని కొందరూ దుష్ట శక్తులు వారి కీర్తిని అణచివేయాలని కొన్ని తారాలుగా దుష్ప్రచారం చేసారూ రాజ్యాంగం లో రాష్ట్రపతి గారి నుంచి గ్రామ సర్పంచ్ వరకు పరిపాలన ఎలా చేయాలో విస్పష్టంగా ఉందన్నారు. దాని గురించి ఎక్కడ మాట్లాడరని అన్నారు. బడుగు బలహీన వర్గాల రక్షణ, హక్కులపై అంబేద్కర్ చేసిన త్యాగం, కృషి, పోరాటం గురించి బహుజనులు తెలుసుకుంటే తమ ఆధిపత్యం పోతుందని భావించారని అన్నారు. ఉద్యోగ నియామకం, ఉన్నత విద్య ప్రవేశాల్లో ఎస్ సి ఎస్ టి లకు అన్యాయం జరుగుతుందన్నారు. మెరిట్ అభ్యర్థి ని రిజర్వేషన్స్ లో సీట్, ఉద్యోగం కేటాయించడం మూలన నష్టపోతున్నమన్నారు. ఈదికాక ప్రొమోషన్స్ లో గుర్తించకుండా అణచివేతకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో గొప్ప కార్యక్రమం చేపట్టిన నల్ల శ్యామ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ల దేవయ్య మట్టిపూలు ఎడిటర్, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి,పులి గోవర్ధన్ బరిసె కళావేదిక జిల్లా అధ్యక్షులు,బిరుదుల లక్ష్మణ్ న్యాయవాది,కూర్మాచలం ఉమామహేష్ న్యాయవాది, బండారి రమేష్,మేకల శశిధర్, నకుమళ్ళ సత్యం,చింతల తిరుపతి , మానుపాటి శ్రీనివాస్,గిరిమల్ల చిట్టిబాబు, మాదారపు గంగాధర్, పబ్బ మురళి, లక్కం రమేష్, బడే శ్రీనివాస్, సూరమళ్ళ సంతోష్, ఆకు రాజు, పల్లె రవి, దాసండ్ల కమలాకర్,కాయితీ శ్రీమివాస్ జిల్లా ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,సంకె మహేష్, దుమాల గంగాధర్,పురాణం రాజేందర్ అధ్యక్షులు సారంగాపూర్ మండల బేడ, బుడిగే జంగం సంఘం,సుంకరిపెల్లి అశోక్ కండక్టర్, బిట్ల ప్రకాష్,దాసరి లచ్చయ్య,అటుకుల జాన్సన్,కొల్లూరి సురేందర్,తదితర అంబేద్కర్ వాదులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఆయుర్వేద సహజవైద్య కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

ఆయుర్వేద వైద్యంతో మొండి రోగాలకు శాశ్వత పరిష్కారం..... డాక్టర్ రఫీ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /షేక్ షాకీర్: మిర్యాలగూడ: అక్టోబర్: 12 మెరుగైన వైద్య సేవలు రోగులకు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఈదుల గూడ హనుమాన్ టెంపుల్ సమీపాన ఇరవేద (ఆయుర్వేద) సహజ వైద్య కేంద్రం ను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను, తాజా మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి లకు వైద్య కేంద్రం నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాచీన నాడీ వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ విలేకరులతో మాట్లాడుతూ ఆయుర్వేదంతో ఎన్నో మొండి రోగాలకు శాశ్వత పరిష్కారం తమ కేంద్రంలో చూపబడుతుందన్నారు. తాత ముత్తాతల కాలం నుంచి తమ కుటుంబం ఆయుర్వేదం వైద్యంతో ఎన్నో మొండి రోగాలకు వైద్యం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్, ఖమ్మం పాల్వంచ వరంగల్ మిర్యాలగూడ అచ్చంపేట ప్రాంతాలలో తమ కేంద్రాల ద్వారా వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రతి శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అపాయింట్మెంట్ తీసుకొని వైద్య సేవలను పొందాలన్నారు. అధిక బరువు తగ్గుట, పక్షవాతం, క్యాన్సర్, గుండెపోటు,మోకాళ్ళ నొప్పులు, మధుమేహం, కిడ్నీ గాల్ బ్లాడర్ స్టోన్స్, అర్షమొలలు, బొల్లి సోరోయాసిస్, మైగ్రేన్ తలనొప్పి, కీళ్లవాతం, వెన్నునొప్పి ఉండే సమస్యలు, కంటి సమస్యలు తదితర రోగాలకు ఆయుర్వేదంతో తమ వద్ద చికిత్స అందించబడుతుందని డాక్టర్ రఫీ తెలిపారు. వివరాలకు 9392827132,7386947132 నెంబర్లకు ఫోన్ చేసి అపాయింట్మెంట్ తీసుకొని వైద్యం సౌకర్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఆఫ్ ఇరవేద ఎం.ఎన్. అర్జున్, త్రిపురారం ఆల్ఫా స్కూల్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సలీం, సయ్యద్ రిజ్వాన,మిర్యాలగూడ సెంటర్ నిర్వాహకులు సకినా, కృష్ణ ప్రసాద్, ఫైజాన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల వెంకన్న, శేఖర్ రెడ్డి, వేములపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, రావుల పెంట మాజీ సర్పంచ్ మర్రి ఎలియాస్, తదితరులు పాల్గొన్నారు.







RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిరసన

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆదివారం ఐబి చౌరస్తాలో మంచిర్యాల శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా కూడా మెజార్టీ సంఖ్యాకులైన అయినా బీసీలకు దక్కాల్సిన హక్కులు , రాజ్యాధికారంలో వాటా రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకబాటుకు గురవుతున్నారని ఈ రాష్ట్రంలో అనేక రకాలైన బీసీ ఉద్యమాల ఫలితంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చిన మేరకు ఈ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 9 ను తీసుకురావడం జరిగినది ఆ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలైనా రెడ్డి జాగృతి పేరుతో బీసీలకు రిజర్వేషన్ల కల్పిస్తు ఇచ్చిన జీవోకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగిందని నిన్న హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపడం జరిగిందని ఈ తీర్పు పట్ల మెజార్టీ బీసీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు ఉన్నదని ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, టీఆర్ఎస్, బిజెపి , పార్టీలు బీసీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం లో ఒక్క తాను ముక్కలేనని నిరూపించుకున్నారు , దేశవ్యాప్తంగా 10% కూడా లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యుసి రిజర్వేషన్ల పేరుతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 55 నుండి 60 శాతంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కూడా వ్యతిరేకించడం బాధాకరమైన విషయము. ఇకనైనా బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ల కోసం తమిళనాడు రాష్ట్రం లో మాదిరిగానే రాజ్యాంగం లోని ఆర్టికల్ 9 వ షెడ్యూల్ లో పొందు పరిచి పార్లమెంట్ లో బిల్ ఆమోదం పొందే విధంగా రాష్ట్రం లో అన్ని రాజకీయ పార్టీలు కృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా కోరినారు బీసీ రిజర్వేషన్ల పట్ల స్థానుకూలంగా లేని రాజకీయ పార్టీలను రాబోయే అన్ని ఎన్నికలలో మా ఓట్లు మేమే వేసుకొని అగ్రవర్ణాల రాజకీయ పార్టీలకు బుద్ధి చెబుతాం అని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో బీసీలకు దక్కల్సిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలతో పాటు పద్మశాలీలు కూడా పోరాటలు చేయాలని ఈ సందర్భంగా కోరినారుఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ , తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు మరియు బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య, సంఘం నాయకులు చెలిమెల అంజయ్య, అంకం సతీష్, జే శ్రీనివాస్, చంద్రగిరి చంద్రమౌళి, కే బిక్షపతి, రాజేశం తదితరులు పాల్గొన్నారు




# నూతనవధూవరులనుఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి..

ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్12// నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని ఒకటవ వార్డు హన్మంతాపూర్ కు చెందిన ఆరుట్ల మల్లేష్ కుమార్తె వివాహం నర్సాపూర్ పట్టణ సమీపంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి స్తానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు అశోక్ గౌడ్,సత్యం గౌడ్,సూరారం నర్సింలు,షేక్ హుస్సేన్,బిక్షపతి,ఆంజనేయులు గౌడ్,ఏళ్ళమయ తదితరులు ఉన్నారు



# ఆలయ ధూప దీప నైవేద్యాల కొరకు ఉత్తర్వులు విడుదల

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల ఇల్లూరు గ్రామంలో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అర్చన చేయుచున్న పూజారి కృష్ణ ప్రసాద్ శర్మ కు ఆలయ దీప దూప నైవేద్యాల కింద నిలవారి జీతం ఇచ్చుటకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ ఉత్తర్వులు జారీ కావడానికి ప్రధాన కారణమైన మాజీ కేంద్రమంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరులు జువాజి ఆనందరావు కి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ కు ఆలయ పూజారి కృష్ణ ప్రసాద్ శర్మ కృతజ్ఞతలు తెలియజేశారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue (Endowments) Department – Extension of Dhoopa Deepa Naivedyam Scheme to the eligible temples in the State - Orders – Issued.

REVENUE (ENDOWMENTS.I) DEPARTMENT

G.O.Rt.No.527    Dated:27.09.2025.
Read the following:

1) Govt., Memo.No.31321/Endts.I/2024-1, Dated:05-03-2025
2) From the Commissioner (FAC), Endowments Department, Telangana, Hyderabad Letter Lr.No.F3/16409/2024, Dated: 6.1.2025 & 18.08.2025.

ORDER:

In view of the orders issued in the Memo 1st read above, and the list of eligible temples furnished by the Commissioner of Endowments Department in the letter 2nd read above, Government after careful examination, hereby extend Dhoopa Deepa Naivedyam Scheme to the following temple:

| Name of the applicant | Name of Temple |
| --- | --- |
| Rayaprolu Krishna Prasad Sharma , S/o Narasimha Murthi | Sri Prasana Anjaneya Swamy Temple, Illuru Village, Madhira Mandal, Khammam District |

2. The Commissioner of Endowments Department shall take further necessary action, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Endowments Department, Telangana, Hyderabad.
Copy to:
The PS to Hon'ble Minister, Endowments.
The PS to Principal Secretary to Government, Revenue (Endowments) Department.
Sf/Scs.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణ లక్ష్మి గార్డెన్స్ లో రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 8 లక్షల 50వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా చేస్తూ రాజకీయాల్లోకి రావడం తో ప్రజలతో నాయకులతో మంచి అనుబంధం ఉంది రాజకీయాల్లోకి సేవ చేయాలని ఉద్దేశం తో రావడం జరిగింది,ప్రజలకు సేవతోనే నాయకులకు సమాజంలో గుర్తింపు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రములో ప్రజలకు రేషన్ కార్డులు,ఉచిత కరెంట్,ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,ఉచిత బస్సు,రుణ మాఫీ,రైతు భరోసా,ఇందిరా శక్తి పథకం ,ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య శ్రీ లో గుండె శస్త్ర చికిత్సలు చేయటం జరుగుతుంది రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ హాస్పిటల్ సంఖ్య ను పెంచింది. అందరి సహకారం తో రాయికల్ అభివృద్ధి చేస్తారాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఎమ్మెల్యేనన్ను గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి,సంక్షేమ ఫలాలు అందజేసి వారి రుణం తీర్చుకుంట అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఏ ఎం సి ఛైర్మన్ గన్నె రాజిరెడ్డి,రవీందర్ రావు,కోల శ్రీనివాస్,అచ్యుత రావు,తాజా మాజీ కౌన్సిలర్ లు,సర్పంచ్ లు, ఎంపిటిసి లు,పట్టణ మండల నాయకులు,యూత్ నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ ట్రాన్స్ఫారం లో ఉన్న కాపర్ ను దొంగిలించిన దొంగలు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం మల్లారం రామచంద్రాపురం గ్రామాలకు చెందిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీం క్రింద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం సుమారు 8 లక్షల రూపాయల విలువ కలిగిన ట్రాన్స్ఫారంలో ఉన్న కాపర్ ను దొంగలు దొంగిలించినారు రెండు రోజుల క్రితం రాత్రి విద్యుత్ ఆపి ట్రాన్స్ఫారం లో ఉన్న కాపర్ ను దొంగిలించినారు నిన్న మోటర్లు వేయటానికి వెళ్లి చూడగా ట్రాన్స్ఫారంలో ఆయిల్ మొత్తం బయటకు తీసి లోపల ఉన్న కాపర్ కేబుల్ మొత్తం తీసుకెళ్లినారు ఈ లిఫ్ట్ కింద సుమారు 1000 ఎకరాలు సాగు ఉన్నది గతంలో కూడా నెల రోజుల క్రితం పక్కనే ఉన్న జాలిముడి మంచినీటి పథకం ట్రాన్స్ఫారంలో ఉన్న కాపర్ కూడా దొంగిలించినారు ఈ ట్రాన్స్ఫారం లో కాపర్ పోయిన విషయాన్ని గుర్తించి మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో లిఫ్ట్ చైర్మన్ కరివేద రాంబాబు కంప్లైంట్ ఇచ్చినారు దీనిపై స్పందించి ట్రాన్స్ఫారంలో కాపర్ దొంగిలించిన దొంగలను వెంటనే పట్టుకొని కొత్త ట్రాన్స్ఫారం వేయటానికి ఏర్పాటు చేయాలని రామచంద్రాపురం మల్లారం గ్రామ రైతుల కోరుతున్నారు.

# జిల్లా కబడ్డీ విజేతలు:నిశిత క్యాంపస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలకి చెందిన విద్యార్థులు.. హాయతనగర్‌లో 8/10/2025 న జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా స్థాయి అండర్-19 బాలుర కబడ్డీ పోటీల్లో,కందుకూరు నిశిత క్యాంపస్ ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ జే ఆర్ కళాశాల విద్యార్థులు పి. శ్రీనాథ్ మరియు డి. కార్తిక్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ దీప, పిడిగణేష్,పిఈటీ హనుమంత్ మరియు స్టాఫ్ సభ్యులు విద్యార్థులను అభినందించి,రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరచి ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ జే ఆర్ కళాశాలకు మంచి పేరు తెచ్చేలా కోరారు







# ఘనంగా ఠాగూర్ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్,(అక్టోబర్ 12) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని ఠాగూర్ విద్యానికేతన్ లో 1996 -97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంనుఆదివారం బ్రహ్మాండ్లపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ 28 ఏళ్ల తర్వాత కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో తాము నేడు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధ్యమని అన్నారు. నాడు తాము విద్యా నేర్పిన విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రమణ, పద్మరేఖ, నాటి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండలంలో అంబేద్కర్ స్మరణం నల్ల శ్యామ్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆవుల సత్యం, మాజీ వైస్ ఎంపీపీ గొల్లపల్లి మండల%శీ% పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ఈ కార్యక్రమం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోను ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆవుల సత్యం మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ ఒక దిక్సూచి అని కొనియాడారు అలానే అంబేద్కర్ గారి స్మరణ కార్యక్రమం కొరకు రావాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమం నిర్వహించుకోవడానికి అంబేద్కర్ పొందుపరిచిన భావప్రకటన హక్కు ద్వారా సాధ్యమైందన్నారు. మహనీయుడు ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో పరిమితమైన వారు కాదని అంబేద్కర్ అందరివాడని అన్నారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలో ప్రారంభించిన నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో అంబేద్కర్ సంఘ%శీ% అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, బాబు జగ్జీవన్ రామ్ సంఘ%శీ%, అధ్యక్షులు జెరూపోతుల కొమురయ్య,అడ్వొకెట్ చిర్ర దిలీప్,కొంద్ర తిరుపతి అధ్యాపకులు,చెవులమాద్ది గంగాధర్, నర్సయ్య,నరేందర్, చంద్రయ్య, గంగాధర మధుసూదన్,దావుల రాకేష్ కుమార్,మద్దూరి నవీన్,గొర్రె జాకబ్, కడమండ వెంకటి, రాజేష్,శ్రీనివాస్ అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.





# రత్లవత్ టిక్లి కుటుంబానీ పరామర్శించిన డా.తీగల అనిత రెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కేసి తండాలో.. మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా.తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ..కె.సి.తండా నివాసి కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ రత్లవత్ టిక్లి మరణంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అలాగే గంగారం తండా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునవత్ రవి తల్లి మునవత్ ద్రోణి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి,కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆవుల యాదయ్య,ఆద్యనాయక్,రాజు నాయక్,పాండు నాయక్,అల్లే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం13అక్టోబర్ 2025

# భానుపురి క్రాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పిడమర్తి మధు

టపాసు దుకాణదారులకు అధికారులు,ప్రజలు సహకరించాలి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేయనున్న టపాసుల దుకాణాలకు గాను భానుపురి క్రాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా పిడమర్తి మధు, గౌరవ సలహాదారులుగా పాలవరపు రాజేష్,ధార పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా జన్నపాల రాహుల్, కార్యదర్శిగా పోలోజు వినయ్, సహయ కార్యదర్శిగా మాచర్ల ఉపేందర్, కోశాధికారిగా శిల్ప అజయ్, సహాయ కోశాధికారిగా కోసూరి సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పిడమర్తి మధు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ఎప్పటి మాదిరిగానే అధికారులు చెప్పిన స్థలంలో నిబంధనలకు లోబడి దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు నిర్ణయించుకున్నామన్నారు. అధికారులు సూచించిన స్థలంలో కాకుండా బయట ఎవరైనా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే అధికారులు తగిన చర్యలు తీసుకొని తమకు సహకరించాలని కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు టపాసులను అధికారులు నిర్ణయించిన స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణదారుల వద్దనే కొనుగోలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పల్స్ పోలియో చుక్కలు వేసిన గాలి

## సంపత్ యాదవ్, కమిషనర్ వెంకట్ రెడ్డి

మేడ్చల్ ప్రజాగొంతుక ప్రతినిధి 12 అక్టోబర్ 2025 పోలియో దినోత్సవం సందర్భంగా ఈరోజు దమ్మాయిగూడ మున్సిపల్ ఆఫీస్ నందు 5 ఏళ్ల వయసు వరకు గల చిన్నారులకు మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గర్ల్స్ సంపత్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి తో కలిసిపల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు వేయడం జరిగినది. అనంతరం గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలనుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ప్రతి సంవత్సరం తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రైత సమాజాన్ని నిర్మించే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డీ మునిసిపల్ సిబ్బంది పిల్లలు ,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగినది



# అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని అమీర్‌పేట్ గ్రామ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమం



నిర్వహించారు.గ్రామ పెద్దలు పిల్లలకు పోలియో చుక్కలు వేయగా,ఈ కార్యక్రమంలో హైదాబాద్ రాజేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్‌లు,ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు కడల భాస్కర్,మాజీ వార్డ్ మెంబర్ సాంబ మల్లేష్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకుడు గల్లా అనిల్ కుమార్,అలాగే ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు.

## కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి.

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి దేశ వ్యాప్త పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్లాపూర్ డివిజన్ లోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని..చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం



దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో డాక్టర్ ధరణి రెడ్డి , వెంకటమ్మ, సువర్ణ , వాణి , రమాదేవి, మరియమ్మ , స్థానిక నాయకులు తాండా వాసుదేవ్ గౌడ్ , అల్లాడి కృష్ణ, రమేష్ , మెండ రఘువరన్ పాల్గొన్నారు.

# పల్స్ పోలియోచుక్కలుకార్యక్రమాన్ని ప్రారంభించిన నెమలి అనిల్‌కుమార్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ లోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను గ్రేట్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ సందర్శించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగినది.అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే మన ధ్యేయంగా పనిచేయాలి. అప్పుడే పుట్టిన పిల్లనుండి ఐదు సంవత్సరాల్లో పిల్లలందరికీ తప్పకుండా ప్రతి సంవత్సరం పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు కాలనీల నాయకులు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనంద్విచక్ర వాహనంపై ఉన్న బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన తండ్రి బంధం లక్ష్మీనారాయణ కొడుకు అనిల్ లారీ యాక్సిడెంట్ కి గురయ్యారు. ఈ ప్రమాదంలో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలు తండ్రి పరిస్థితి విషమంఆ సమయంలో అటుగా వెళు తున్న చింతకాని పోలీసులు ఏఎస్ఐ లక్ష్మణ్ బ్లూ కోల్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో క్షతగాత్రులను పోలీస్ వాహనంలో హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి



లక్ష్మీనారాయణ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందగా కొడుకు అనీలు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం...



# నిండు జీవితానికి రెండు చుక్కలు...! చిక్కిరి శ్రీకాంత్

పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకే.. పల్స్ పోలియో చుక్కలు టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. టిఎస్ఎస్ఓరాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు, పోలియో రైత సమాజాన్ని నిర్మించేందుకు చిన్న పిల్లల తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు పెద్దపులి నాగారం గ్రామంలో..అంగన్వాడీ సెంటర్ (1) టీచర్ శ్యామల అంగన్వాడి సెంటర్ (2) లలో పెద్ద ఎత్తున పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది అదేవిధంగా నందిపల్లి గ్రామం మరియు పడమటి తండా గ్రామం ఏనుగు చెరువు తండా తీగలకుండా తండా లలో ముఖ్యంగా.. పెద్దపులి నాగారం పల్లె దావకాన డాక్టర్ సౌమ్య ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలను వేయడం జరిగింది చుట్టుపక్కల లో ఉన్నటువంటి.. ఇటుక బట్టీలలో పనులు చేసుకునే పిల్లలకు సైతం.. పోలియో చుక్కలు వేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ప్రత్యేక శ్రద్ధ వహించి చిన్నపిల్లలకి.. ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని.. కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది




# 90 సంవత్సరాల రాష్ట్ర సైనిక సమితి ఘనంగా వేడుకలు

ప్రజా గొంతుక వరంగల్ రాష్ట్ర సేవికా సమితి విజయ దశమి ఉత్సవాలు నేడు వరంగల్లోని కె కన్వెన్షన్ హాల్,వరంగల్ చౌరస్తా లో జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముందుగా బాలికలచే ప్రదర్శించ బడిన యష్టి,యోగ్చాప్,అభినయ గీతాలు,ఏకపాత్రాభినయనం వంటి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.తరువాత ఉత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుజ్జులా సౌమ్య గారు మాట్లాడుతూ నేటి కాలంలో స్త్రీల ప్రాముఖ్యత,లింగ భేద విషయాలు తెలుపుతూ ప్రతి స్త్రీ ఇట్టి సంస్థలతో మమేకమై దేశభక్తి కలిగి సబలలుగా వర్ధిల్లాలని తెలిపారు.తరువాత ప్రధాన వక్తగా విచ్చేసిన రాష్ట్ర సేవికా సమితి ప్రాంత సహ కార్యవాహిక పాలగుమ్మి భాస్కర లక్ష్మి మాట్లాడుతూ సంఘటిత కార్యాల ద్వారా విజయాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది.శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపకులు పరమ పూజానీయ డాక్టర్జీ దర్శించిన ఆత్మనిర్భర భారత్ గూర్చి ప్రస్తావించారు.అంతే కాక ప్రస్తుతం మన దేశం ఏ విధంగా అభివృద్ధి పథంలోకి దూసుకొని వెళ్తుందో దానిని మరింత పురోగమ దిశలోకి తీసుకొని వెళ్ళే బాధ్యత నేటి తారంమీదే ఉందని గుర్తుచేశారు.అలాగే 89 సంవత్సరాలు పూర్తి చేసుకొని 90 వ సంవత్సరం లోకి అడిగిడుతున్న రాష్ట్ర సేవికా సమితి స్థాపకులు వందనీయ లక్ష్మీబాయి కేల్కర్ గారిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ప్రాంత సంచాలిక మాగంటి అరుణ,వరంగల్ జిల్లా కార్యవాహిక మద్దాల అర్చన,హన్మకొండ జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత,ప్రాంత అధికారిని జ్యోతక్క మరియు పూర్వ వరంగల్ సంఘచాలిక పోకల జ్యోతిర్మయి లు పాల్గొన్నారు




# దామోదర్ రెడ్డి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పులదయాకర్ బృందం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే,దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి వర్యులు టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయాకర్ ఆధ్వర్యంలోనివాళులు అర్పించడం జరిగినది. అనంతరం మమదర్ రెడ్డి తనయుడు రాంరెడ్డి సర్వోతం రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం ఇంకా ఈ కార్యక్రమంలోయువనాయకులు పెరబోయిన అనీల్ దొడ్డి, లక్ష్మణ్ కాంగ్రెస్ కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగినది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలి

రాబోయే కాలంలో గ్రామాల అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది.గ్రామ సర్పంచి అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.బూరకొండ సత్తయ్య ముదిరాజ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు భూరకొండ సత్తయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విధంగా మాట్లాడారు. నేటి రాజకీయ రంగంలో యువతకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే యువతకు రాజకీయ రంగంలో అవకాశం కల్పించాలని కోరినారు. గ్రామాలలో వేలిముద్ర వేసే వ్యక్తులను సర్పంచి,జెడ్పిటిసి,ఎంపిటిసి అభ్యర్థులుగా నియమించే బదులు చదువుకున్న వ్యక్తులను యువతను సర్పంచి,జెడ్పిటిసి,ఎంపిటిసి అభ్యర్థులుగా నియమించేందుకు వివిధ రాజకీయ పార్టీ ముఖ్య నాయకులు యువతకు అవకాశం ఇచేలా ప్రయత్నం చేయాలని అన్నారు.చదువుకున్న నేటి యువత చేతుల్లోనే గ్రామాల అభివృద్ధి ఉన్నదని అన్నారు.రాబోయే కాలంలో కాబోయే యువ రాజకీయ నాయకులు యువతనే వారి చేతుల్లోనే రాజకీయం ఉన్నదని తెలిపారు.కాబట్టి గ్రామాల అభివృద్ధి చెందాలి అంటే చదువుకున్న యువతకు రాజకీయ రంగంలో చోటు కల్పించి అభ్యర్థులుగా నియమించాలని కోరినారు.కుల్కచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నాకు ఒక్క అవకాశం కల్పించండి.ఈ గ్రామానికి సేవ చేసి మరింత అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.



# బి.యన్.రెడ్డి పోరాట ఫలితమే శ్రీరాంసాగర్ రెండో దశ

ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ప్రజా గొంతుక న్యూస్,(అక్టోబర్ 12)సూర్యా పేట: శ్రీరామ్ సాగర్ రెండవ దశ రూపకర్త స్వాతంత్ర్య సమరయోధులు, కమ్యూనిస్టు దిగ్గజం కామ్రేడ్ దివంగత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితంగానే శ్రీరాంసాగర్ రెండో దశ ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలో శంకుస్థాపన జరిగిందని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.యన్.రెడ్డి తుంగతుర్తి ప్రాంతంలో పుట్టి ఆ ప్రాంతం నికి న్యాయం చేయాలని ఆనాడు నల్లగొండ జిల్లా సగభాగంగా ఉన్న సూర్యాపేట, తుంగతుర్తి, నకిరేకల్ సగం కోదాడ నియోజకవర్గాలలో సాగు తాగునీరు అందించాలని ఆరాటపడి ఆనాడు 1996 మార్చి 6న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో తిరుమలగిరి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయించి ఈ ప్రాంతంలో కరువును నివారించాలని చెప్పి ఆరటపడిన మహానీయుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని గుర్తు చేశారు. 2008 మే 9న మరణించడంతో అదే నెల సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బి.ఎన్.రెడ్డి మే 16న జరిగిన వర్ధంతి సభలో శ్రీరామ్ సాగర్ రెండో దశ ప్రాజెక్టుకు బి.యన్ రెడ్డి పేరుని నామకరణం చేయాలని ఆనాటి మంత్రి కె,జానారెడ్డి, ఎమ్మెల్యే ఆర్, దామోదర్ రెడ్డి అభిప్రాయపడ్డారని తెలిపారు.ఆ తర్వాత జరిగిన పరిణామాలలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే సూర్యాపేటలో ఒక సభలో ఆనాడు మంత్రిగా ఉన్న జానా రెడ్డి ద్వారా ఈ ప్రాంతంలో సాగు తాగునీరుకు ఇబ్బందులు తొలుగుతాయని దీనికి శ్రీరామ్ సాగరే శరణ్యమని శ్రీరాంసాగర్ సాధించకపోతే ఈ ప్రాంతం చాలా వెనకబడి న ప్రాంతంగా ఉంటదని వారికి చెప్పి ఆనాడు కాలువలు తవ్వించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇది ప్రజలకు ప్రజా త్రంతుల వాదులకు అందరికీ తెలుసునని అప్పటికి ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే ప్రజలను సమీకరించి శ్రమదానం ద్వారానైనా కాలువలను తవ్విస్తానని ప్రకటించిన నాయకులు కామ్రేడ్ బియన్ రెడ్డి ఇది జగమెరిగిన సత్యం తరవాత ప్రభుత్వాలు దిగివచ్చి కాలువలు తోవ్వడం నీరు రావడం జరిగిపోయింది. ఈ కాలువకు మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఆ ప్రాంత ఎమ్మెల్యే కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఎంసిపియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. అనేకమంది ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మంత్రులు కడియం శ్రీహరి, పొన్నాల లక్ష్మయ్య బి.యన్.రెడ్డి పేరుని పెట్టాలని వినతి పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. నేటికీ ఆ పోరాటం కొనసాగుతా ఉంది అది పెడచెవిన పెడుతున్న ప్రభుత్వాలు ఇప్పుడు దామోదర్ రెడ్డి పేరు పెడతామనటం ఎంతవరకు సమంజసం దామోదర్ రెడ్డి పేరు పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు కానీ వారి పేరు పెట్టడానికి విద్యాసంస్థలు, భవనాలకు అలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి కానీ శ్రీరాంసాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు ను నామకరణ చేయాలని ఎంసిపిఐ యు డిమాండ్ చేస్తుందని తెలిపారు.




# బేతెస్థ మినిస్ట్రీస్ లో ఘనంగా 2025 ప్రపంచ పాస్టర్ల దినోత్సవం




బిషప్ దుర్గం ప్రభాకర్ – హెప్సిబాకు ఘన సన్మానం ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట పట్టణ కేంద్రం, 4 వ వార్డు ఖాసీంపేట నందు బేతెస్థ ప్రార్ధన మందిరంలో విశ్వాసులు ఘనంగా పాస్టర్స్ దినోత్సవం నిర్వహించినారు ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ – హెప్సిబా ను మరియు పాస్టర్ మొరుగురి రూబెన్ – కమలమ్మ, పాస్టర్ కొండేటి లాజర్ – ఎస్తేరమ్మ, పాస్టర్ కొమ్ము హెూసన్నా, పాస్టర్ బాణాల సైమన్ లను సంఘ సభ్యులు పూల మాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పాస్టర్స్ డే ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ ఆదివారం రోజున పాస్టర్ అప్రిసియేషన్ డే గా జరుపుకుంటారని గుర్తు చేస్తూ ప్రపంచం లోని నాతోటి దైవజనులందరికి పాస్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేతెస్థ సంఘ పెద్దలు మాట్లాడుతూ దేవుని పిలుపు కు లోబడి పరిచర్య ప్రారంభించి నిందలు అవమానాలు భరించి ఆకలి దుఃఖము ముఖములో కనబడకుండా నిత్యము దేవుని రాజ్య సువార్త ను ప్రకటిస్తూ,నిత్య జీవములోనికి అనేకమంది నడుపుతూ మన సంఘం కోసం, మన కుటుంబం కోసం,మరియు రాష్ట్రం, దేశం, ప్రపంచంలోని ప్రజలందరి రక్షణ కొరకు నిత్యము ప్రార్థిస్తూ ఆధ్యాత్మికంగా, ఆత్మీయంగా ఎంతో మమ్ములను బలపరిచిన మా యొక్క ఆత్మీయ తల్లి దండ్రులను సన్మానం చేయడం ఎంతో ఆనందం గా ఉందని బావోద్వేగానికి లోనై ఆనందం వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో యడవెల్లి యేసుపాదం,సురేష్, మిర్యాల కళింగ రెడ్డి, పేతురు, బాబు, కిరణ్, సుధాకర్, భాస్కర్,జానయ్య తదితరులు పాల్గొంటున్నారు



# పేకాట స్థావరాలపై మెరుపు దాడి

ఎస్సై రాజు ఆధ్వర్యంలోప్రజా గొంతుక న్యూస్ 12 10 2025 మెదక్ జిల్లావెల్దుర్తి మండలం పరిధిలోని దామరంచ అటవీ ప్రాంతం అవుట్‌స్కర్ట్స్ వద్ద కొందరు వ్యక్తులు హెడ్స్ అండ్ టేల్స్ అనే జూద ఆట ఆడుతున్నారని తెలిసింది. ఈ సమాచారాన్ని ఆధారంగా చేసుకొని, ఎస్‌ఐ వెల్దుర్తి తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడి నిర్వహించారు. దాడి సమయంలో, అక్కడ జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకుని, సుమారు పది మందికి పైగా వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు అని అన్నారు దాడి సమయంలో సంఘటన స్థలాన్ని పరిశీలించగా, జూదంలో ఉపయోగించిన 5 మోటార్ సైకిళ్లు, 8 మొబైల్ ఫోన్లు మరియు రూ.3,29,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. అక్కడి నుండి సేకరించిన ఆధారాలను ఆధారంగా చేసుకొని, జూదం నిర్వహించిన ప్రధాన వ్యక్తులు మరియు పరారీలో ఉన్నవారి వివరాలను సేకరించడానికి దర్యాప్తు కొనసాగుతోంది.జూదం ఆడటం వలన గ్రామీణ ప్రాంతాల్లో చట్టం మరియు శాంతి భద్రతలకు భంగం కలగవచ్చని, ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సీఐ రంగాకృష్ణ తెలిపారు. ప్రజల సహకారంతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై సంబంధిత విభాగ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అన్నారు



# బీసీలకు రిజర్వేషన్ల నిలుపుదలపై నల్ల బ్యాడ్జీ లతో నిరసన....

నల్గొండ జిల్లా ప్రతినిధి /షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:అక్టోబర్:12 బీసీ లకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ల ను నిలుపుదల చేయడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీ ల తో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ లు మాట్లాడుతూ బీసీ ల కు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు నిలుపదల చేయడం దుదృష్ట కరం అన్నారు..రాజ్యాంగ పరంగా బీసీ . బిసీ లకు రిజర్వేషన్లు కల్పించే వరకు జేఏసీ ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిరుమలగిరి అశోక్ కోలా సైదులు ముదిరాజ్ మురళి యాదవ్ దాసరాజు జయరాజ్ నల్లగంతుల నాగభూషణం గుడిపాటి కోటయ్య నాయుడు భాస్కర్ నేతి సత్యనారాయణ ముఖ్య రంజి బాబు తోట వెంకటేశ్వర్లు మల్లో సైదాచారి ఈశ్వర చారి క్రాంతి శ్రీనివాస్ తన్నీరు పాండురంగయ్య ఓగుల సైదులు గౌడ్ పసుల కాశ యాదవ్ లక్ష్మీనారాయణ రిబ్బ రాంబాబు పానుగంటి హరి కిషన్ ఉపేందర్ వెంకటేశ్వర్లు పగిలి సైదయ్య గంగుల బిక్షం సోమలింగం తదితరులు పాల్గొన్నారు





# రోడ్డు ప్రమాదం లో గాయపడిన కుటుంబానికి జనయేత్రి ఫౌందేషన్ ఆర్థికచేయూత

నల్గొండ జిల్లా ప్రతినిధి /షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:12రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్లగొండ పట్టణం పెద్ద బండ ప్రాంతానికి చెందిన జక్కల మల్లేష్ కుటుంబానికి జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆదివారం 25 కిలోల బియ్యం, పదివేల నగదు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనయేత్రీ ఫౌండేషన్ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎండి సలీం, గాదే నరసింహ, జాజాల కృష్ణ, పోగుల సందీప్, కోట సైదులు, అవురెండ్ల సందీప్, అమీర్ అలీ, జక్కుల పృధ్వి, బొజ్జ సైదులు, పాక పరమేష్, తదితరులు ఉన్నారు.

# మనఇంటి చుట్టూ పరిసరాలను.. శుభ్రంగా ఉంచుకుందాం. చిక్కిరి శ్రీకాంత్.



జర్నలిస్ట్ శుభ్రం చేస్తున్న సందర్భంలో.. ఫోటో క్లిప్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... శనివారం సాయంత్రం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు... కరెంటు స్తంభాలు వేసి.. అడ్డుగా ఉన్న చెట్లను కొట్టివేయడంతో.. ఎవరి ఇంటి ముందు వారే శుభ్రంగా ఉంచుకోవాలి అనే ఆలోచనతో.. పడిపోయిన కొమ్మలు అన్ని తీసి అక్కడ వేసినటువంటి స్తంభానికి మట్టి కరెక్టు వేయకపోవడంతో.. దానిని చూసి కరెంటు పోల్ కి చుట్టుగా.. మట్టి వేసి అక్కడ ఉన్న కొమ్మలు అన్ని తీసివేయడం జరిగింది.. ఇది గమనించిన... బిజెపి పార్టీ సీనియర్ నాయకులు.. రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్.. కారులో వెళ్తూ ఫోటో తీసి.. పంపించడంతో ఆశ్చర్యానికి గురైన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రతి ఒక్కరూ ఇదేవిధంగా చేసినట్లయితే.. పెద్దవారికి మరియు చిన్న పిల్లలకి వైరల్ ఫీవర్ లు రాకుండా అరికట్టొచ్చని తెలియజేస్తూ.. అయినప్పటికీ నా ఇంటికి దగ్గర లేకున్నా.. రోడ్డు అవతల రోడ్డు ఉన్నప్పటికీ.. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని.. ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది అని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు




# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరైన ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) మాజీ మంత్రి వర్యులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు స్వర్గీయ శ్రీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మ తుంగతుర్తిలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బాబా షరీఫ్,బోడిగే అరుణ బాలకృష్ణ చౌటుప్పల్ బార్అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ పస్తం గంగారాం పాల్గొని పూలమాలవేసి నివాళు లర్పించి,శ్రద్ధాంజలి ఘటించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 13 అక్టోబర్ 2025

# జల్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో.. పల్స్ పోలియో చుక్కలు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని.. జల్పల్లి మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకి అంగన్వాడి ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మరియు ఐఎన్టీయూసీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఎస్సీ డెప్టీ చైర్మన్ యంజల వినోద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# జూలపల్లిలో వాహనాల తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ సనత్ కుమార్




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ సనత్‌కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి వాహనదారుడు చట్టబద్ధ పత్రాలు కలిగి ఉండడం తప్పనిసరి అని, లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నిర్లక్ష్యపు చర్యలు తమ భద్రతకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తాయని హెచ్చరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం తప్పనిసరి అని, ఈ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ ఎం.డి. సయ్యద్ అలీ, మనోహర్, కుమారస్వామి పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్ర శివారులో మాజీ మంత్రి స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి10 వ రోజు కార్యక్రమానికి హాజరై దామోదర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంభ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

# నిండు ప్రాణానికి రెండు చుక్కలు.. యాతం పవన్ కుమార్






(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ నగర పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో 11 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కలు వేయించడం జరిగింది తెలంగాణ వ్యాప్తంగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో చుక్కలను ప్రతి ఒక్కరూ వినియోగించుకొని.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా.. పవన్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు

# వడ్డీ వ్యాపారస్తు లారా ఖబర్దార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెంజిల్లా చర్ల మండలం ఫైనాన్స్ నడుపుతున్న వారి మీద లేఖ విడుదల చేసిన మావోయిస్టులు.ప్రజల అవసరాన్ని బట్టి పేద ప్రజల దగ్గర పెద్ద మొత్తంలో వడ్డీ వసూలు చేస్తున్నా.. మీరు వేసే అధిక వడ్డీలకు వాళ్ళు కట్టలేని పరిస్థితిలో ఉంటే వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నా.. ఫైనాన్స్ వెంటనే మీ పద్ధతిని మార్చుకోవాలని హెచ్చారించారు. మీరు చేస్తున్న దౌర్జన్యానికి ప్రజలు ఏం చేయాలో తెలియని కొంతమందివారు పరిస్థితుల్లో చనిపోతున్నారు. మరి కొంతమంది అవి ఇవి అమ్ముకొని రోడ్డు మీద పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. మీరు చేసే వ్యాపారాల వల్ల మీరు మీ కుటుంబాలతో బానే ఉంటున్నారు. మీ దగ్గర వడ్డీలకు తీసుకున్న వాళ్ళు రోడ్డు పాలు అవుతున్నారు. ఇదే మా హెచ్చరిక వడ్డీ వ్యాపారస్తులారా ఇక ప్రజల దగ్గర దోచుకోవటం ఆపకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అని తెలిపారు. ప్రజలారా ఇక వడ్డీ వ్యాపారస్తులకు మీరు కట్టనవసరం లేదు. ఇంతవరకు కట్టిన కాడికి చాలు మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే మాకు తెలియజేయాలని కోరారు. వెంకటాపురం, ఆలుబాక, ఎదిర, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం,వరకు వడ్డీ వ్యాపారస్తులకు ఎవరూ కట్టకండి. వాళ్లకు మీరు భయపడి ప్రాణాలు కోల్పోకండి. ఎవరైనా మిమ్మల్ని ఎదిరించి, బెదిరించి డబ్బులు కట్టించాలని చూస్తే మాకు తెలియజేయండి వారికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అని తెలిపారు. ఈ లేఖ తో ఒక్కసారిగా చర్ల లో ఫైనాన్స్ దారులు వడ్డీ వ్యాపారస్తులు భయభ్రాంతులకు లోనయ్యారు. మావోయిస్టు పార్టీ వరుస ఈ రెండు నెలల్లో ఇది నాలుగో లేఖ విడుదల చేశారు.



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ
పత్రికా ప్రకటన
తేదీ 11-10-2025

వడ్డీ వ్యాపారులారా ఖబర్దార్..
వడ్డీ రూపంలో ప్రజలకు డబ్బులు ఇచ్చి ప్రజల రక్తాన్ని పిండుతున్న వడ్డీ వ్యాపారులకు ఇదే మా హెచ్చరిక..

ప్రజల అవసరాన్ని బట్టి పేద ప్రజల దగ్గర పెద్ద మొత్తంలో వడ్డీ వసూలు చేస్తున్నా మీరు వేసే అధిక వడ్డీలకు వాళ్ళు కట్టలేని పరిస్థితిలో ఉంటే వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వెంటనే మీ పద్ధతిని మార్చుకోవాలి మీరు చేస్తున్న దౌర్జన్యానికి ప్రజలు ఏం చేయాలో తెలియని పరిస్థితులలో కొంతమంది చనిపోతున్నారు మరి కొంతమంది అవి ఇవి అమ్ముకొని రోడ్డు మీద పడుతున్నారు మీరు చేసే వ్యాపారాల వల్ల మీరు మీ కుటుంబాలతో బానే ఉంటున్నాయి మీ దగ్గర వడ్డీలకు తీసుకున్న వాళ్లు రోడ్డు పాలు అవుతున్నారు. ఇదే మా హెచ్చరిక వడ్డీ వ్యాపారస్తులారా ఇక ప్రజల దగ్గర దోచుకోవటం ఆప్ చేయండి లేదంటే ప్రజా కోర్టులో శిక్ష తప్పదు ప్రియమైన ప్రజలారా ఇక వడ్డీ వ్యాపారస్తులకు మీరు కట్టనవసరం లేదు ఇంతవరకు కట్టిన కాడికి చాలు మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే మాకు తెలియజేయండి వెంకటాపురం ఆలు బాగా ఎదిర చర్ల దుమ్ముగూడెం భద్రాచలం వరకు వడ్డీ వ్యాపారస్తులకు ఎవరూ కట్టకండి వాళ్లకు మీరు భయపడి ప్రాణాలు కోల్పోకండి ఎవరైనా మిమ్మల్ని ఏదిరిచ్చి బెదిరించి డబ్బులు కట్టించాలని చూస్తే మాకు తెలియజేయండి వారికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు.

ఇట్లు
విప్లవాభి వందనాలతో
కార్యదర్శి
లచ్చన్న



# డీఎస్పీగా ఎంపికైన శ్రీకాంత్ కు ఘన సన్మానం.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన ముడుసు శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో డి.ఎస్.పి గా ఎంపికైన సందర్భంగా ఆదివారం శ్రీకాంత్ చదువుకున్న గుర్రంపోడు మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల యాజమాన్యం 2004-05 పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నవోదయ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాంత్ చిన్నప్పటినుండి ఎంతో పట్టుదలతో శ్రమించి డీఎస్పీగా ఎంపిక కావడం తమ పాఠశాలకు ఎంతో గర్వ కారణమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తాను సాధించిన ఈ గొప్ప విజయం వెనుక తన యొక్క ఉపాధ్యాయుల కృషి అమూల్యమైనదని తెలియజేశారు. తన విజయం తన అమ్మమ్మ కాశమ్మకు అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి,రావుల వెంకటనారాయణ గౌడ్,పన్నాల గోపాల్,సత్యం,జహంగీర్, శ్రీనివాస్,స్వప్న,నేహా,చంద్రమోహన్,పూర్వ విద్యార్థులు నారాయణ, రొండి ఏడుకొండలు,రవి,శ్రీధర్, కొండలు,శివ,వెంకటేష్,శ్రీనివాస్, ప్రకాష్,చంద్రకళ,హసీనా,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలి.. కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : పిల్లలకు పోలియో సోకకుండా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో, లింగంపల్లి విలేజ్ బస్తీ దావఖానాలో స్థానికంగా నివసిస్తున్న పేద ప్రజల పిల్లలకు డి ఏం హెచ్ ఓ డాక్టర్ లలితా దేవి తో కలిసి పోలియో టీకాను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వేశారు. ఈ సందర్భంగా నూతనంగా రంగారెడ్డి జిల్లా మెడికల్ %డ% హెల్త్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టిన లలితాదేవి ని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ చుక్కలు వేయించేల చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ మొహమ్మద్ ఆవేజ్, హీన, డాక్టర్ సమీన, డాక్టర్ జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, %టూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సైదులు యాదవ్, మహేష్, సాయి, రాకేష్, శరణ్, ముంతాజ్ బేగం, సరోజిని శ్యామల హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి స్టేడియంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ గ్రేస్, స్క్రీన్ ఫర్ లైఫ్ అనే థీమ్ తో నిర్వహించిన గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్( 10%ఖ,5ఖ,2ఖ%) ఎనిమిదో ఎడిషన్ ను ఎమ్మెల్యే గాంధీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు లు ముఖ్య అతిథిలుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ లక్షలాది మందిని కబళిస్తున్న కాన్సర్ మహమ్మారిపై అవగాహన కల్పించాల్సిన సామాజిక బాధ్యత మనందరి పై ఉందన్నారు. "ఆరోగ్య తెలంగాణ" ను నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఆరోగ్యాన్ని మించిన సంపద ఏదీ లేదన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. సమాజంలో క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు "గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్" చేస్తున్న కృషి అభినందనీయమని తెలియచేసారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. "గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్" 10%ఖ, 5ఖ, 2ఖ%రన్ నిర్వహించడం చాలా అభినందనియమని ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పై విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది అని, నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరం అని గుర్తు చేయడం ఈ రన్ ఎంతగానో తోడ్పడుతుంది అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని, శారీరక శ్రమ వలన మానసిక ఉల్లాసం, ప్రశాంతత చేకూరుతుంది అని, మారిన జీవన శైలి లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యాయమం చేయాలని, ఈ రన్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని, ఇది ఒక మంచి శుభపరిణామం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.చినబాబు సుంకవల్లి తదితరులు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : హఫీజ్ డివిజన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రజలు పల్స్ పోలియో కార్యక్రమంలో విజయవంతం చేయాలన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడండి. 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. 2చుక్కలు పోలియో మందు వేయించి మీ పిల్లల బంగారు భవిష్యత్తు కు బాటలు వేసి పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, నాయకులు కావూరి అనిల్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవం... కార్పొరేటర్ రాగంనాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ లో జరిగిన గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని, అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం గ్యార్వి ఉత్సవం అన్ని హంగులతో అంగరంగ వైభవంగా జాతర వాతావరణం ఉట్టి పడేలా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే గ్యార్వి షరీఫ్ పండుగను జరుపుకోవాలని సూచించారు. ఎల్లవేళలా మీ వెన్నంటే ఉండి అన్ని రకాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గఫర్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, %టూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కాదర్ ఖాన్, తాహెర్, అజిజ్, షాదిక్, మహబూబ్, అలీం, ఖలీల్, అలీ, రజాక్, మీర్ అలీ, నర్సింహా, సైదులు, సత్యనారాయణ, దస్తగిరి, జగదీశ్, నాందేవ్, ముస్లిం సోదరులు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకుపోలియోచుక్కలువేయిద్దాం

## మహమ్మారిని తరిమివేద్దాం : కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : రెండు పోలియో చుక్కలతో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాంమని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాశ్ నారాయణ నగర్ కాలనీలోనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన “పల్స్ పోలియో” కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పసిబిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తల్లిదండ్రులు తప్పక వేయించాలని, పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయటం వల్ల అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు అని, పోలియో రహిత సమాజమే లక్ష్యంగా నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ యొక్క అవకాశాన్ని డివిజన్లోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు 5ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్ రావు, శివ ముదిరాజ్, మహేశ్వర్ రెడ్డి, బసవేశ్వర్ రావు, ఆషా వర్కర్ సుజాత, సపోర్టింగ్ స్టాప్స్ అక్తర్ బేగం, సతీష్, ఈశ్వర్, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన రానా ప్రతాప్

– అభినందించిన గ్రామస్తులు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (ప్రజా గొంతుక) తన ఉద్యోగ సాధనలో ఆదర్శ జీవితాన్ని గుర్తు చేసుకునాడు కుర్తి రావులచెరువు గ్రామంలో గ్రూపు1 ఉద్యోగానికి ఎంపికైన టువంటి రాణా ప్రతాప్ గారు తన విలు వైన సలహాలు సూచనలు యువతకు అందజేయడం జరిగింది.యువత ఫస్ట్ తెలుసుకోవాల్సినవి సిలబస్ దాని ప్రత్యేక కొరకు ప్రత్యకంగా టైం టేబుల్ తయారు చేసుకొని ప్రిపరేషన్ కొనసాగించాలని , మోక్ టెస్టుల ద్వారా తన సామర్థ్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని హితబోధ చేశారు. తనవిద్యభ్యాసం కుర్తిరావల్ చెరువు గ్రామంలో మొదటి తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో , పదవ తరగతి మల్దకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు ఇంటర్మీడియట్ గురుకుల మదనాపురంలో డిగ్రీ ఎఫ్ సి ఆర్ ఐ ములుగు ఫారెస్ట్ కళాశాల సిద్దిపేట్ లో చదవడం జరిగింది గ్రూప్ వన్ ఉద్యోగం మొదటి ప్రయత్నం లోనే రావడం జరిగింది.మరియు ఉద్యోగ ఉద్యోగ సంపాదనకై కృషిచేసిన ప్లాన్ ను గ్రామంలో ఉన్నటువంటి యువతకు మరియు గ్రామ ప్రజలకు వివరించారు.తన వంతు సహాయంగా సామాజిక సేవ చేసి ముందుకు సాగుతాఅ గుర్తు చేసుకునాడు ఇట్టి కార్యక్రమం లో తన తండ్రి క్లాస్మేట్స్1988బి89 పాల్గొని అభినందించరూ. యువత ఆనంద్ , విజయ్ కుమార్, ఆనందరాజు, ఖాజా, వెంకటేష్ గౌడ్, కృష్ణ, కరెన్న, బుచన్న, శేషన్న తదితరు లు పాల్గొనారు.



# డ్రైవర్ /ఓనర్స్ లసంక్షేమమేనా ధ్యేయం నూతనఅధ్యక్షుడువీరేష్‌గౌడ్

నేటి వార్త : అలంపూర్ తాలూకా ప్రతినిధి అక్టోబర్ 12 ఎడిట్ రాజోలి /వడ్డేపల్లి మండలలకు సంబంధించిన డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ల సంక్షేమం కొరకు తాను నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వీరేష్ గౌడు అన్నారు ఆదివారం వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతినగర్ పట్టణంలో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా వడ్డేపల్లి మండల పట్టణానికి చెందిన వీరేష్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన వీరేష్ గౌడ్ దృష్టికి డ్రైవర్స్/ ఓనర్స్ సమస్యలను కొందరు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడుగా ఎన్నికైన వీరేష్ గౌడ్ మాట్లాడుతూ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తక్కువ ఎక్కువ బేధం లేకుండా కలిసికట్టుగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించేందుకుకృషి చేయాలని ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు నా వంతు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ ఓనర్స్ కర్రెప్ప బాబు/ రాజు కృష్ణ / రాముడు/ హెచ్ నరసింహ సోమేశ్/ సి రాజు/ హెచ్ ఈశ్వర్ బి మద్దిలేటి/ ఎరుకలి వెంకటేశు తెలుగు రవి/ బొంకూర్ అశోక్ కోడిగుడ్ల నరసింహ/ కుమ్మరి మద్దిలేటి /కుమ్మరి పరిష/ చాకలి మహేష్/ చాకలి రాజు/చాకలి రమేష్ సైకిల్ షాప్ రమేష్. ముస్లిం బాబు/ఉదయ్ కుమార్ గౌడ్. ఆంజనేయులు /శాంతిరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఉత్కల్ సేవా సమితి వేడుకల్లో రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ ప్రగతి ఎన్క్లేవ్ పార్కులో ఒరిస్సా ప్రాంతానికి చెందిన వీరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్కల్ సేవా సమితి 6 వార్షికోత్సవ కార్యక్రమానికి రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ సేవా సమితి వార్షికోత్సవానికి తనను ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మీరు చేస్తున్నటువంటి అనేక సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని అన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో ఒరిస్సా ప్రాంతం నుండి వచ్చి ఇక్కడ స్థిరపడి అనేక వృత్తులు చేస్తూ జీవనోపాదం పొందుతున్న వారికీ భారతీయ జనతా పార్టీ తరపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సహాయ, సహకారాలు కమిటీ సభ్యులకు ఉంటుందని, రేపు రాబోయే రోజుల్లో తమ మద్దతు కూడా భారతీయ జనతా పార్టీకి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, రాధాకృష్ణ యాదవ్ మహేష్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, గోపి, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ 2 ప్రాజెక్టుకు ఆర్డీఆర్ నామకరణం



తుంగతుర్తి దివంగత ఆర్, దామోదర్ రెడ్డి సంతాప సభలో ముఖ్యమంత్రి ఏ, రేవంత్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 12)సూర్యాపేట: శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్– 2 కు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ గా నామకరణం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు.ఆదివారం అయన సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు హాజరై దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత రామిరెడ్డి దామోదర్ రెడ్డి శాసనసభ్యులుగా,మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు, త్యాగాలు మర్చిపోలేనివని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్ రెడ్డి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ పేస్ –2 ప్రాజెక్టుకు రాం రెడ్డి దామోదర్ రెడ్డి (ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి ) 2 గా నామకరణం చేస్తామని ఇదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవోను ఇస్తామని చెప్పారు .అంతేకాక ఎస్ ఆర్ ఎస్ పి లో పూడికతీత ,కాలువల లైనింగ్ పనులను చేపడతామన్నారు .రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి ,పలువురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, తదితరులు మాట్లాడారు.మాజీ మంత్రి జానారెడ్డి, ఎం ఎల్ సి శంకర్ నాయక్,తుంగతుర్తి ఎం ఎల్ ఏ మందుల సామేల్,ఎం ఎల్ సి అద్దంకి దయాకర్, కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనమనేని సాంబశివరావు,ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం,సత్తుపల్లి ఎం ఎల్ ఏ రాగమయి,తదితరులు మాట్లాడారు. డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లోనీ బస్తి దావఖాన లో నిర్వహించిన “పల్స్ పోలియో” కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పసిబిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ నిండైన జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో తల్లిదండ్రులు విధిగా వేయించాలన్నారు. మీరు వేయించే రెండు చుక్కలు మీ పిల్లల పోలియో రహిత నిండు జీవితానికి అండగా ఉంటుందని అన్నారు. పిల్లలకు పోలియో చుక్కలతో అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు అని తెలిపారు. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్ సీనియర్ నాయకులు సుమన్, రంగస్వామి ముదిరాజ్, అంగన్వాడీ టీచర్ రాధిక, నర్సింగ్ ఆఫీసర్ వేరోనికా, ఆశ వర్కర్ లత, అంగన్వాడీ హెల్పర్ సుజాత, సపోర్టింగ్ స్టాఫ్ సుధ వైద్యసిబ్బంది, స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా సుర్కంటి అనుప్ రెడ్డి

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం లో రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులు గా సుర్కంటి అనుప్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు జక్క యాదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి దోనూరి కిరణ్ కుమార్ రెడ్డి,సహాయ కార్యదర్శి వరకాంతం ప్రశాంత్ రెడ్డి కోశాదికారి బల్గూరి సురేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఏనుగు నరసింహారెడ్డి,పిన్నింటి రాజశేఖర్ రెడ్డి,తుమ్మల సాయి రెడ్డి, వరకాంతం ప్రమోద్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా సురుకంటి సత్తిరెడ్డి బూడిద దేవేందర్ రెడ్డి సుర్కంటి మోహన్ రెడ్డి,పరకాంతం రంగారెడ్డి, వరకాంతం జంగారెడ్డి,దోనూరు జనార్ధన్, రెడ్డి,సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి,బూషిరెడ్డి మహేందర్ రెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి తదితరులు ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై పాపిరెడ్డి కాలనీలో రవి యాదవ్ పర్యటన



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 12 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి లోని పాపిరెడ్డి కాలనీలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆదివారం మన బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో ప్రజల నివాసాల్లోకి మురుగు నీరు చేరుతుందని, రహదారులు సరిగ్గా లేవని, వీధి దీపాల సమస్య ఉందని అన్నారు. బ్లాక్ నం.6 లో చెత్త తీసుకెళ్లకపోవడంతో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత శాఖలకు చెందిన అధికారులపై ఒత్తిడి తెచ్చి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, సోమనాథ్, గంగాధర్ గౌడ్, శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, వడ్డె శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, బాలరాజు, శ్రీశైలం యాదవ్, కె రాజు చారి, మున్నా, వెంకట్, నరసింహా, పద్మ, అనిత, నాగమణి కాలనీవాసులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం13అక్టోబర్ 2025







# బేతెస్థ మినిస్ట్రీస్ లో ఘనంగా 2025

# ప్రపంచ పాస్టర్ల దినోత్సవం

## బిషప్ దుర్గం ప్రభాకర్ - హెప్సిబాకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 12) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డు ఖాసీంపేట నందు బేతెస్థ ప్రార్థన మందిరంలో విశ్వాసులు ఘనంగా పాస్టర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ - హెప్సిబా ను పాస్టర్ మొరుగురి రూబెన్ - కమలమ్మ, పాస్టర్ కొండేటి లాజర్ - ఎస్తేరమ్మ, పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ బాణాల సైమన్ లను సంఘ సభ్యులు పూల మాల, శాలువాతో ఆదివారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పాస్టర్స్ డే ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ ఆదివారం రోజున పాస్టర్ అప్రిసియేషన్ డే గా జరుపుకుంటారని గుర్తు చేస్తూ ప్రపంచం లోని నాతోటి దైవజనులందరికి పాస్టర్స్ డే శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేతెస్థ సంఘ పెద్దలు మాట్లాడుతూ దేవుని పిలుపు కు లోబడి పరిచర్య ప్రారంభించి నిందలు అవమానాలు భరించి ఆకలి దుఃఖము ముఖములో కనబడకుండా నిత్యము దేవుని రాజ్య సువార్త ను ప్రకటిస్తూ,నిత్య జీవములోనికి అనేకమంది నడుపుతూ మన సంగం కోసం, మన కుటుంబం కోసం,మరియు రాష్టం, దేశం, ప్రపంచంలోని ప్రజలందరి రక్షణ కొరకు నిత్యము ప్రార్ధిస్తూ ఆధ్యాత్మికంగా, ఆత్మీయంగా ఎంతో మమ్ములను బలపరిచిన మా యొక్క ఆత్మీయ తల్లి దండ్రులను సన్మానం చేయడం ఎంతో ఆనందం గా ఉందని బావోద్వేగానికి లోనై ఆనందం వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో యడవెల్లి యేసుపాదం,సురేష్, మిర్యాల కళింగ రెడ్డి, పేతురు, బాబు, కిరణ్, సుధాకర్, భాస్కర్,జానయ్య తదితరులు పాల్గొన్నారు



# పేకాట కేంద్రంపై పోలీసుల

# మెరుపు దాడి పలువురి అరెస్ట్..

ప్రజా గొంతుక న్యూస్, ( టి రాజగోపాల్ అక్టోబర్ 12 హైదరాబాద్ కూకట్ పల్లి లోని హాస్టల్ లోని పెంట్ హౌస్ పై గత కొంతకాలంగా రహస్యంగా పేకాట కేంద్రం నడిపిస్తున్న నిర్వాహకులను విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్ పల్లి పోలీసులు ఏడుగురిని మెరుపు దాడి చేసి అరెస్టు చేశారు. బాలానగర్ డిసిపి కె సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ హెచ్ ఓ సుబ్బారావు పర్యవేక్షణలో డిఐ కొండలరావు నేతృత్వంలో పోలీస్ బృందం ఈ ఆపరేషన్ నిర్వహించింది. నిందితుల నుండి 97,370 నగదు సెవెన్ స్మార్ట్ మొబైల్ ఫోన్లు ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాలనగర్ డిసిపి కే సురేష్ కుమార్ తెలిపారు.